# శృంగార రసాధి దేవత

## "రావులపాటి"

ఆ అద్భుతమైన ఆమె అందాన్నిమాసి తన్మయుడనైపోయాను. ఒక్కమారు 'కళా భాస్కర్', 'ఉత్తమ్'ల సోయగపు వొంపులతో శృంగారపు విరుపులతో సౌందర్యపు భవనా జగత్తు నుండి జాలు వారిన దేవకన్యలా తోచింది. మిత్రుడి పెళ్ళికి హనుమకొండ వెళ్ళిన నాకు ముమ్మొందుగా ప్రత్యక్షమైంది. ఆ అందం మాసి నా డెందం ఆనందంతో వుప్పొంగింది. నాలో కలవరంతో గూడిన కలరవం విద్యుద్దీపాల కాంతి మిరిమిట్లు కొల్పుతుండగా నాదస్వర మస్తాన్ హృదంతరాళాలతో సన్నాయి గీతం ఆలపిస్తుండగా రంగు రంగుల కాంతి పరిమణాలు కనుల మిరుమిట్లు కొలుపుతూ ఇంద్రధనుస్సులా కాంతులీనుతుండగా మాశానామెను.


దివి నుండి భువికి దిగిన దేవత, ఆమె మాపులు మరుని తూపులు, ఆమె నవ్వు మన్మధ కెళీలాస్యాలు, ఆమె క్రీగంట మాపుతో నా గుండె లయ తప్పి తనువు అర్పణమైంది. అంతమంది మాస్తున్నారన్న ధ్యాసలేదు. ఆమెనే మాస్తూ గుటకలు మ్రింగుతూ ఉన్మాదిలా ఆమెవైపే అడుగులు

**ఇదంతా మీకు చాలా విసుగు కలిగించవచ్చు. కాని ప్రేమికుల హృదయాలలో చిరస్థారిగా వుండే ఆకర్షణ వియోగంనుండి పునస్పంధాన శృతిలో రవళించే రస రమ్య గీతికా కృతి ఒక్క భావుకునికే తెలుసు.**

వేస్తున్నాన్న యింగితం ఇసుమంతయినా లేదు. పలకరింపులు మర్చిపోయి, సభ్యతా సభ్యతలు విస్మరించి, వుచితానుచితములు కోల్పోయి ఆమె దగ్గరగా వెళ్ళాను. తమకం తనువెల్లా పరచుకొని నా కళ్ళు మదన మందారాలయ్యాయి. ఒక్కక్షణం అంతే వేజారి పోయింది. ఆమె వెళ్ళిపోయింది.

ఆత్రంగా ఆబగా ఆర్తిగా ఆశగా ఆమెను చేరి నాచేతులతో తనువెల్లా పెనవేసి నా కళ్ళతో అందాలని దోచేసి నా తనువులోని అణువణువు పులకించగా మనసు రవళించగా ఆమెను నా స్వంతం చేసుకోవాలనుకొన్నాను. కాని... చే జారింది స్వర్గం.

నాకు తెలుసు ఆమె నన్ను ఆహ్వానించిందని, నా కోసమే ఎదురు మాస్తోందని నేనంటే ఆమెకు ఎనలేని ఇష్టమని మా ఇద్దరి బంధం ఎన్నెన్నో అనుభూతుల స్వర్గమని ఆమె కోసం నేను నా కోసం ఆమె మమ్మల్ని విడదీయలేనిది అనుబంధం. కాని విధి బలీయమైనది. కాలం కలసిరాక మా మధ్య ఎడబాటు కల్గింది. అందుకేనేమో కించిత్ కోపం. కాని అది నా తప్పు కాదు. దూరంగా ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చేందుకు వెళ్ళాను. ఆమెను మరచిపోవాలని, ఆమెనుంచి ఎడబాటు చెందాలని కాదు. ఆమె వియోగం



నిజంగా నాకువిషాదం నరసత లేని జీవితం.

ఇదంతా మీకు చాలా విసుగు కలిగించవచ్చు. కాని ప్రేమికుల హృదయాలలో చిరస్థాయిగా వుండే ఆకర్షణ వియోగం నుండి పునస్పంధాన శృతిలో రవళించే రసరమ్య గీతికాకృతి ఒక్క భావుకునికే తెలుసు.

ఆమె, నేను ఇరువురం ఎంతో కాలంగా ఒకరి కోసం ఒకరుగా ఒకరిలో నొకరు ఇమిడిపోయేంత సన్నిహితులం. అనుకోకుండా ఇలాగే ఓ రోజు బజారులో దర్శనమిచ్చింది. అప్పుడప్పుడే నాలో యవ్వన రేఖలు అంకురిస్తున్నాయ్

తనువులో పులకరింతలు తెలుస్తున్నాయ్. ఆమెను చూడగానే నాలో వుద్వేగం ఉదయించింది. ఆ చిర్నవ్వులను సొంతం చేసుకోవాలి, ఆ సొగసులు నలిపేయాలి, ఆమె అణువణువు నాలో తాదాత్మ్యం చేసుకొని తనివి తీరా అనుభవించాలి. ఆమె సౌందర్యాధి దేవత. అన్ని అందమైన అద్భుతమైన వస్తువులోంచి తిలమంత తీసి తయారు చేసిన తిలోత్తమ. ఆమె కురులు నల్లని నిగనిగలాడే తూనీగ రెక్కల్లాంటి వుత్తవ్ కుంచె వేసిన కురులు ఆమె చెక్కిళ్ళు 'కళా భాస్కర్' కమనీయ శిల్ప రాగరంజితాల వాకిళ్ళు.

ఆమె అధరాలు పావనీ సుధాకర్ కలం నుండి జాలువారే రసగుళికల్లాంటి



మధుర మనోజ్ఞ మనోహరాలు.

ఆమె మెడ శంఖంలా తళ తళలాడే ఆనందపు హేల—

ఆమె వక్షద్వయం చూపులతో కట్టేసి అందంతో చుట్టేసి మనిషిని బానిసను చేయగల సెన్సేషనల్ ఫీవర్స్‌మయం.

ఆమె హృదయం విశాలమై విశ్వంలా హృద్యమమై విజ్ఞాన భరితమై, ఎల్లలు లేని విరిమల్లెల పరిమళం గుభాళించే నిత్య సత్యమైన 'సిక' 'రాజ' రసికత్వం.

ఆమెను నా స్వంతం చేసుకొన్నాను. ఆమెను తనివి తీరా ఆస్వాదించాను. కాని ఎంతకూ తాపం తీరడం లేదు. ఆమెకు బానిసనయ్యాను. ఆమె నన్ను లాలించేది మురిపించేది మరిపించేది ఏడిపించేది అచెలా అల్లరి చేసేది

ఎనెన్నో వూసులు చెప్పి వూహాలు రేపి ఆశలుచూపి, ఆహ్లాదాలు రేపేది. ఆమె సునిసిత సరాగాల చక్కిలిగింతల ముందు మల్లిక్ ఎంత?

ఆమె నవ్వించేనవరత్నాల ముందు నేనో అర్థం కాని పజిల్‌ను— వొయ్యారాల ముందు ఓడిపోయిన ఆరాధకుడను.

కొంతకాలం ఎడబాటు కలిగి ఉద్యోగ రీత్యా ఆమె విరహాగ్నిలో వేగిపోయాను.

ఇన్నాళ్ళకు మళ్ళీ స్నేహితుని పెళ్ళిలో మళ్ళీ నా కంటబడి, నా వంట పండింది. ఎలాగైనా ఆమెను ఆక్రమించుకోవాలి. ఆమె అందాల్ని దోచుకోవాలి. పూర్వం ఆమె చురుక్కుమనిపించే యవ్వనాగ్నిలో వేగి, సొగిపోతూ తన తళుకు బెళుకులతో ఆకర్షించే నవ యవ్వనాంగి కుసుమ కోమలాంగి నేడో ప్రౌఢ. అనుభవం తాలూకు అందాలు మరింత శోభను తెచ్చి పెట్టాయి. కొంచెం బొద్దుగా తయారైనా అందంలో మిల మిల మెరిసిపోతోంది. మరింత కొత్త అందాల్ని సంతరించుకొని నాకు కన్ను గీటుతోంది. కవ్విస్తూంది.

నా అన్వేషణలో కొంచెం సమయం గడిచి పెళ్ళి ముహూర్తం సమీపించింది. నా కోరిక ఫలించింది. ఒంటరిగా చీకట్లో కుర్చీలో ఆసీనురాలై నా కంట బడింది. అంతే దొంగలా వెనకగా వెళ్ళి ఆమెను నా రెండుచేతులతో కౌగలించుకొన్నాను. హృదయానికి హత్తుకొన్నాను. ఆమెతో సహా గదిలో దూరి తలుపేసుకున్నాను. ఇంక ఎవ్వరేమనుకున్నా అనుకోనీ! నా దేవత నన్ను కరుణించింది. 'నాకు లభించింది నా భూమిక' అదే నాకు వేయి వసంతాలవేడుక. ఇక ఆమె నా శృంగార రసాధి దేవత. ✻